






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 31 జూలై 2025


# గుంతలోకి వెళ్లిన బస్సు




మునిపల్లి సూర్య మేజర్ న్యూస్: మండలంలోని మక్తక్యాసారం రోడ్డులో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సదాశివపేట నుంచి రోజు మాదిరిగానే బుధవారం ఉదయం కూడా మక్త క్యాసారం పెల్లి విద్యార్థులు, ప్రయాణికులను సదాశివపేట కు వస్తున్న క్రమంలో పెద్దలోడి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆటోను, రోడ్డుపై ఏర్పడిన గుంతను తప్పించబోయి పక్కనే ఉన్న కాల్వలోకి దూసుకెళ్లింది. పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. అందులో ప్రయాణిస్తున్న సుమారు 60 మంది ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. వారిని సురక్షితంగా బయటకు తీశారు. అదుపు తప్పుతున్న బస్సును రోడ్డుపైకి ఎక్కించే క్రమంలో డ్రైవర్ కు స్వల్పగాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సు అదుపు తప్పిన విషయాన్ని సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ కు సమాచారం అందించగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితులను డ్రైవర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు, విద్యార్థులను వారి వారి కుటుంబీలు, బంధువులు వచ్చి తీసుకెళ్లారు. అయితే కాల్వలో కి దూసుకెళ్లిన బస్సును తీసేందుకు సంగారెడ్డి డిపో నుంచి మెకానిక్ లు వచ్చి సంగారెడ్డికి తీసుకెళ్లారు. కాగా రోడ్డు బాగా లేకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని డిపో మేనేజర్ తెలిపారు.

# సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత : కలెక్టర్

◆ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడంలో రాజీ పడొద్దు ◆ పశు వైద్య సేవలు విస్తృత పరచాలి ◆ హవేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ◆ నూతన రేషన్ కార్డులు పంపిణీ. ◆ మధ్యాహ్న భోజనం పరిశీలన పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ.






మిగతా 5లో



# ముఖ గుర్తింపు తో పెన్షన్ ఇవ్వడం వల్ల అక్రమాలకు చెక్ : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

✦ వృద్ధులకు వేలిముద్రలు రాని వారికి ఈ యాప్ ఎంతో ప్రయోజనం.
✦ పోతిరెడ్డిపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్.




మిగతా 5లో


# బరితెగించిన ఇసుక మాఫియా..!




✦ నక్కవాగులో నానా నాటకాలు ✦ వాల్టా చట్టానికి తూట్లు ✦ రాత్రివేళల రవాణా హెూరాహెూరీ ✦ అధికారుల మొండికేసిన స్పందన


మిగతా 2లో

# బరితెగించిన ఇసుక మాఫియా..! ముందుండి నడిపిస్తున్న ఖల్నాయక్ ఎవరు..?

**- నక్కవాగులో నానా నాటకాలు - వాల్టా చట్టానికి తూట్లు**
**- రాత్రివేళల రవాణా హెూరాహెూరీ - అధికారుల మొండికేసిన స్పందన**



కంది సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని బ్యాతోల్, లక్డారం, ఇస్మాయిల్ ఖాన్ పెట్ గ్రామాల మీదుగా ప్రవహించే నక్కవాగు.. ఇప్పుడు కృత్రిమ ఇసుక





మాఫియాకు ఆశ్రయంగా మారింది. నిషేధితంగా ఉన్నప్పటికీ, హద్దులు దాటి దర్జాగా కృత్రిమ ఇసుక తయారీ సాగుతుండడం గమనార్హం. తాజాగా బ్యాతోల్ గ్రామ పరిధిలో దాదాపు పదుల సంఖ్యలో ఇసుక వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి, ఈ ముఠా కృత్రిమ ఇసుకను టన్నుల కొలదీ రాత్రి వేళల్లో రవాణా చేస్తుండటం కలకలం రేపుతోంది.

**నక్కవాగులో రసాయనాల రచ్చ**

బ్యాతోల్ ప్రాంతంలో ప్రవహించే నక్కవాగులో రసాయన వ్యర్థాలు కలిసిన జలాలతో కృత్రిమ ఇసుక తయారీ చేస్తున్నారు. హై టిడిఎస్ గల ఈ జలాలు ఇనుమును కూడా కరిగించే స్థాయిలో ఉండటంతో, ఈ ఇసుకను వినియోగించడం నిర్మాణ రంగానికి ప్రమాదకరం కావొచ్చు. అయినా, అధికారుల నిశ్చలతతో మాఫియా రెచ్చిపోతోంది.

**వాల్టా చట్టం కలశాయిగా మారిందా?**

పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వాల్టా చట్టం.. ఇక్కడ బూతులుగానే మిగిలిపోయింది. నక్కవాగులో ఏర్పాటైన ఫిల్టర్లను తొలగించాలన్న ఉద్దేశంతో పలు దఫాలు అధికారులు దాడులు చేసినా, తిరిగి అదే రీతిలో కార్యకలాపాలు మళ్లీ పునరావృతం అవుతున్నాయి. కొన్ని వర్గాల ప్రకారం, అవినీతి అధికారులకు భారీగా ముడుపులు ఇవ్వడంతో, చర్యలు కొనసాగడం లేదు.

**రాత్రివేళల్లో ఇసుక లారీలు.**

తాజాగా మంగళవారం రాత్రి బ్యాతోల్ నుంచి లక్డారం మీదుగా సుమారు యాభై భారీ లారీలు కృత్రిమ ఇసుకను తరలించాయి. ఒక్కో లారీ సామర్థ్యం 45 టన్నుల వరకు ఉండగా, మార్కెట్ ధర ప్రకారం ఒక్క రాత్రికే దాదాపు 40 లక్షల విలువైన అక్రమ ఇసుక నగరానికి చేరినట్లు సమాచారం. వర్షాకాలం కారణంగా సహజ ఇసుక కొరత నెలకొనడంతో, వీరి వ్యాపారానికి 'గోల్డెన్ డేస్' వచ్చాయని తెలిసింది.

**సిండికేట్ వెనుక కల్'నాయక్'?**

ఇసుక వ్యాపారుల ఈ సిండికేట్‌కు స్థానిక రాజకీయ నేతల భారం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లాకు చెందిన ఓ అధికారి చర్యలకు ముందుకొస్తే, అతన్ని బెదిరించి వెనక్కు నెట్టినట్లు సమాచారం.



అంతేకాదు, సంబంధిత శాఖలలో ఓ పెద్ద అధికారి కు నేరుగా ముట్టజెప్పినట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

**"మేము చూస్తున్నాం.. కానీ వారు వినడం లేదు"**

సూర్య తో మాట్లాడిన సంగారెడ్డి రెవెన్యూ శాఖకు చెందిన అధికారి ఒకరు (పేరు చెప్పకుండానే) "మేము చర్యలు తీసుకుంటున్నాం. కానీ వీరు వినడం లేదు. పోలీసులకూ సమాచారం ఇవ్వండి" అని పేర్కొనడం గమనార్హం. అధికారుల మాటల వెనుక ఉన్న బలహీనతలు స్పష్టంగా బయట పడుతున్నాయి.

**త్వరలో చారిత్రాత్మక దాడులు?**

ఈ పరిస్థితుల్లో జిల్లా అధికారులు, విజిలెన్స్ అధికారులు సమన్వయంతో రాత్రి వేళల్లో ఆకస్మిక దాడులు చేస్తే, ఈ మాఫియాకు చుక్కలు చూపించవచ్చు. అప్పుడే ఈ 'ఇసుకాసురుల' వెనుక ఉన్న అసలైన 'కల్ నాయకులు' బహిర్గతమయ్యే అవకాశం ఉంది. ఇసుక మాఫియాను అరికట్టడంలో పాలకుల ఆలోచనలే కీలకం. వాల్టా చట్టానికి గౌరవం ఉండాలంటే, నిఘా, చర్యలు ఒకే దిశగా సాగాలి. లేకపోతే... నక్కవాగు లాంటి ప్రాకృతిక వనరులు 'నరకవాగుల'వైపు ప్రయాణించటం ఖాయం.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మున్సిపల్ వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమిషనర్ శ్రీ రామ్ చరణ్ రెడ్డి తెలిపారు, బుధవారం ఎన్జీవోస్ కాలనీ - 3 వార్డు లో డ్రైనేజ్,పరిశుద్ధ సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్, పరిశుద్ధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రాములు, కాలనీవాసులు ఆనంద్ కుమార్, హయాన్, ఇమ్రాన్, అక్రమ్, పాముల కిషన్‌తోపాటు మున్సిపల్ సిబ్బంది వినీత్, రామే రాజు ఇతరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు పరిరక్షణ మనందరి బాధ్యత



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..... హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయం కూల్చివేత ఘటనపై కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందకిషోర్ శర్మ ఆధ్వర్యంలో రామాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అలాగే ఎస్ఐ శ్రీనివాస్ కు దేవాలయంపై దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందకిషోర్ శర్మ మాట్లాడుతూ దేవాలయాలు పరిరక్షణ మన అందరి బాధ్యత దేవాలయాలపై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని అన్నారు. హిందువులపై ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని నిరసనగా మన గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలోబిజెపి మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య కొప్పునూరి వీరేశం పండరి హరీష్ కొంతం రాజు సదానంద గౌడ్ బోనాల రాజు లింగం రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

**-మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి.**
**-ఇరుకోడు గ్రామంలో సీఎం, మంత్రుల ఫోటోలకు మహిళల పాలాభిషేకం.**



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం లో 20 నెలల్లోనే కొత్త రేషన్ కార్డులను అందజేసామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కేదారి సదాశివరెడ్డి అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల ప్రొసీడింగ్ లను అందజేసిన సందర్భంగా బుధవారం రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీ కి సదాశివరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలల పాలనలో ఎన్నో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా అర్హులకు రేషన్ కార్డుల ను అందజేయడం జరిగిందన్నారు. రూరల్ మండలంలో 972 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, వారందరికీ సన్నబియ్యంతోపాటు, ఉచిత కరెంట్, 500 గ్యాస్ పథకాలను వర్తింప చేస్తామన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్, కెసిఆర్ మనవడు ఏ బియ్యం తింటాడో ప్రజలందరూ అదే బియ్యం తింటారని చెప్పి, మోసం చేశారని, కానీ తాము అందరికీ సన్నబియ్యం అందజేశామని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని ఎలక్ట్రికల్ వెహికల్స్ తో పాటు, సంగారెడ్డిలో పెట్రోల్ బంకును సైతం మహిళలు నడుపుతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను కేంద్రం అడ్డుకుంటుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రం అంజిరెడ్డి, మండల నాయకులు మల్లారెడ్డి, సురేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అంజి రెడ్డి, రాజమొహమద్, దుర్గయ్య, రాజిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు మారెడ్డి లత, కిష్టారెడ్డి, మల్లారెడ్డి, బాలకిషన్, మల్లయ్య, రాజు, ఎల్లయ్య,యాదగిరి, బుచ్చయ్య, సుందరయ్య, కొండల్ రెడ్డి, బాపురెడ్డి, గుమ్మడి శ్రీనివాస్, మల్లారెడ్డి, విష్ణు, భూచక్రధర్ రెడ్డి, మల్లయ్య, మాట్లా బాబు, మల్లారెడ్డి, కృష్ణ, మాట్ల శ్రీకాంత్, రాజశేఖర్, బాబయ్య , కొమురయ్య. మహిళలు మల్లవ్వ, అంజవ్వ, మల్లవ్వ, రేవతి, రజిత, భాగ్యమ్మ, అనిత, మాట్ల మల్లవ్వ, వరలక్ష్మి, కమల తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ మండల ప్రెసిడెంట్ గా మున్నూరు ప్రవీణ కూమార్



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ నారాయణఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్,తెలంగాణ ప్రెసిడెంట్ మరియు ఇండియా ఇంచార్జీ సర్వేందర్, తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం, వైస్ చైర్మన్ వై పండరి ఆదేశానుసారంగా బుధవారం నాడు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ రాయికోడ్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ గా రాయికోడ్ మండల పరిధిలోని పింపడ్ పల్లి గ్రామానికి చెందిన మున్నూరు ప్రవీణ కూమార్ ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ బైండ్ల క్రిష్ణ మాట్లాడుతూ రాయికోడ్ మండల తో పాటు ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.

నూతనంగా నియమకమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ రాయికోడ్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ మున్నూరు ప్రవీణ కూమార్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా ప్రెసిడెంట్, జిల్లా చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. రాయికోడ్ మండల పరిధిలోని మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని చెప్పారు




# వధువు వివాహానికి పుస్తె మట్టెల అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన రమావత్ వీణలోక్య,ల కుమార్తె మాధురి వివాహానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోహన్ నాయక్,హాజరై పూస్తె మట్టేలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు రామ్ చందర్ నాయక్,నాయకుడు శ్రీనివాస్,జీవన్,నరేందర్,విట్టల్,సురేందర్,పర్ష,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కృంగిన కల్వర్టులు ఇబ్బందులు గురవుతున్న ప్రయాణికులు



రామాయంపేట మేజర్ న్యూస్ :నిజాంపేటమండల కేంద్రం నుండి జెడ్ చెరువు తండా, బచ్చు రాజు పల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి లో కల్వర్టులు కృంగిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులకు గురవుతున్నారు. డాంబర్ రోడ్డు వేసి సంవత్సరాలు గడుస్తున్న రోడ్డు పరిస్థితిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి సంబంధిత అధికారులు స్పందించి కుంగి ఉన్న కల్వర్టుల వద్ద పనులను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# నమస్తే నర్సాపూర్ కార్యక్రమంతో రాజన్న ..

## ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న రాజన్న

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నమస్తే నర్సాపూర్ కార్యక్రమం లో రాజన్న పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని ప్రజల్లో నమ్మకం విశ్వాసం పెరిగిందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు బుధవారం నమస్తే నర్సాపూర్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3 వ వార్డుల్లో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి వార్డులో ని ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై స్పందించి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా





సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకోవాలని రాజిరెడ్డి ఆదేశించారు అదేవిధంగా వార్డుల్లో ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలపై స్పందించే ఆవుల రాజిరెడ్డి పని శైలిపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు నమస్తే నర్సాపూర్ కార్యక్రమం తో రాజి రెడ్డి పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఇదే నిజమైన ప్రజానాయకత్వం అని పలువురు అభిప్రాయ పడుతున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాజీ జెడ్పిటి శ్రీనివాస్ గుప్తా నాయకులు హబీబ్ ఖాన్ రవిశంకర్ సుధీర్ గౌడ్ కుమ్మరి నాగేష్ కుమ్మరి సురేష్ నరేందర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న రాజన్న

# రేషన్ కార్డు పేద ప్రజల జీవన హక్కు

**"రేషన్ కార్డు లేక ప్రజలు ప్రభుత్వ పథకాలకు దూరం**
**కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలనకు నిదర్శనం"**
**: మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేశం గౌడ్**



కొండాపూర్, మేజర్ న్యూస్ : రేషన్ కార్డు అన్నిటికీ ఆధారంగా నిలుస్తుంది. కానీ గత పది సంవత్సరాలుగా తెలంగాణలో బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేకమంది పేదలకు రేషన్ కార్డులు మంజూరు కాలేదు. అనేక కుటుంబాలు ఈ అర్హత పత్రం లేక ప్రభుత్వ సంక్షేమ పథకాల వలన వెనుకపడ్డాయ సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్ స్పందిస్తూ, "రేషన్ కార్డు లేని వారు ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలకు నోచుకోలేరు. నిత్యావసరాలైన ఆరు కిలోల సన్న బియ్యం కూడా అందలేదు. కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలనకు ప్రాధాన్యత ఇచ్చిన విధంగా మళ్లీ రేషన్ కార్డులు అందరికీ ఇచ్చే దిశగా చర్యలు చేపట్టాం" అని పేర్కొన్నారు.

రేషన్ కార్డు – ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా రేషన్ కార్డు ఉండటం వల్లే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందుతుంది. ఇది కేవలం బియ్యం కార్డు కాదు – ఇది పేద ప్రజల జీవన హక్కులకే గుర్తింపు. ప్రభుత్వం దీనిని ప్రాధాన్యతగా తీసుకొని రేషన్ కార్డు లేని ప్రతి అర్హుడికి కార్డు మంజూరు ఇస్తుందని తెలిపారు.


# కాంగ్రెస్సు విజయయాత్ర... కొండాపూర్ మండలంలో కాంగ్రెస్‌కు కంచుకోట

**● ఎంపీపీ హ్యాట్రిక్ విజయాలతో కాంగ్రెస్ చరిత్ర ● జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థాయిలో రానున్న ఎన్నికల్లో పూర్తి స్వీప్ చేస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై. ప్రభు ధీమా**

కొండాపూర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని రాజకీయ గాలి ఎలా ఉన్నా కొండాపూర్ మండలం మాత్రం ఎప్పటికీ కాంగ్రెస్‌కే ఓటేస్తున్న ప్రజలు కాంగ్రెస్ వైపే నిలుస్తున్నారు. గత పదిహేనేళ్లుగా , కొండాపూర్ మండలంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ విజయాన్ని నిలబెట్టుకుంటూ వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ స్థాయిలో హ్యాట్రిక్ విజయం సాధించిన కాంగ్రెస్ కు ప్రజలు స్పష్టమైన ముద్రవేసారు. ఎంపీపీ స్థాయిలో వరుసగా మూడు సార్లు గెలుపొందడం కాంగ్రెస్‌కు గర్వకారణంగా నిలిచింది. మండలంలో జడ్పీటీసీ స్థానాన్ని కూడా కాంగ్రెస్ రెండు సార్లు సంపాదించగా, మిగతా ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లోనూ అధిక బలం కనబరిచింది. కొండాపూర్ ప్రజలు తాము నమ్మిన పార్టీకి మద్దతు ఇస్తున్నారన్న సంగతి గత ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చాటుతున్నాయి. ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లే దిశగా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పూర్తి విజయాన్ని నమోదు చేయడమే లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై. ప్రభు స్పష్టం చేశారు.

"ప్రజల మద్దతే మా బలమని, ప్రతి ఓటు వెనుక వారి అభిమానం నిలబెట్టుకోవడం కోసం నాయకులు, కార్యకర్తలు నిరంతరం పనిచేస్తున్నామని ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ఇంటింటికీ చేర్చే బాధ్యత మనదే" అని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనే ప్రజలు నమ్ముతారు. తిరిగి గెలిచేంత సమర్థత పార్టీ అభ్యర్థులకూ, కార్యాచరణకూ ఉంది అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి, ఆస్పత్రిలో ఓపి స్టాప్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఫార్మసీ, ల్యాబ్, మందులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్స్ ఉమాకు సూచించారు. కుకునూరుపల్లి మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ కలెక్టర్ కి విజ్ఞప్తి చేశా రు. కలెక్టర్ స్పందించి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ నాయకులు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు అతి తొందరలోనే లబ్ధిదారులకు ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కమిషనర్ రూపాదేవి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ ఇతర నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డులు తీసుకోవడం...
# ప్రజల చిరకాల కోరిక... నెరవేరిన వేళ: కలెక్టర్

● జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు జారీ ● 34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగింది.
● జిల్లావ్యాప్తంగా మొత్తం 44,694 మందికి నూతన రేషన్ కార్డు ద్వారా లబ్ధి చేకూరింది.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...పాపన్నపేట మండలంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుల ద్వారా గతంలో రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకోవడం జరిగింది కలెక్టర్ పాపన్న పెట్ మండలం చిత్రియాల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసినా కలెక్టర్ రాహుల్ రాజ్ రేషన్ కార్డుల తీసుకోవడం ప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం పాపన్నపేట్ మండలం చిత్రియాల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ లో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ సతీష్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్





ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హత గల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నపేట మండలంలో స్థానిక శాసనసభ్యులు వారిచే రేషన్ కార్డుల పంపిణీ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని గ్రామాల వారీగా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 రోజున ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డులు లేవని దరఖాస్తు చేసుకుంటామని తెలపగా ఒక ఫార్మాట్ వారికి అందించి వారు ఇచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఆధారంగా రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు పాపన్నపేట మండలంలో 479 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా కుటుంబ సభ్యుల పేర్ల నమోదు 2342 చేసుకున్నారని చెప్పారు.జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా 34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని. జిల్లావ్యాప్తంగా 44694 మందికి కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపు ఆకస్మిక తనిఖీ

### ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..... సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపును బుధవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేసారు. ఫర్టిలైజర్ షాపులో యూరియా స్టాక్ ను పరిశీలించారు. రోజువారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలని అన్నారు. ఈపాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు అమ్మాలన్నారు. అనంతరం ఒక రైతుతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. రైతులకు ఎరువులను అధిగ ధరకు ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ రేటుకు అమ్మారని తెలియజేయడంతో జిల్లా కలెక్టర్





యూరియాను రైతులకు అధిక ధరకు విక్రయించి నందుకు షాపును సీజ్ చేయమని డిఏఓ కు కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరతలేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని



సూచించారు. ఎరువుల కొరత తలెత్తకుండా అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ ,మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణపై జీవితం ఆధారపడి ఉంటుంది

### -గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లోద్దు : సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: విద్యార్థులు పాఠశాలలో చదువుతోపాటు మంచి క్రమశిక్షణ నేర్చుకోవడం పై జీవితం ఆధారపడి ఉంటుందని సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్ సూచించారు. బుధవారం రూరల్ మండల పరిధిలోని రావూరుకుల జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థుల కు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లోద్దని, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

## కొండాపూర్ మండలంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆర్థిక సాయం



కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల వారీగా 23 లక్షల 90 వేల చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులను . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... “ఆర్థికంగా వెనుకబడిన, వైద్య చికిత్సకు నిధులు అవసరమైన కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని” తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ నాయకులు ఎర్రోళ్ల రవి. వినోద్ నాయక్ పాల్గొన్నారు.

## ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల

### ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పాదయాత్రను దిగ్విజయ పరచండి



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల నాయకులకు, గ్రామ అధ్యక్షులకు, యువ నాయకులకు, కార్యకర్తలందరికీ తెలియజేయునది ఏమనగా! తేదీ 01. 08/2025 శుక్రవారం నాడు, సాయంత్రం ఐదు గంటలకు, సంగుపేట నుండి జోగిపేట కాంగ్రెస్ ఆఫీసు వరకు ,మన ప్రియతమ నాయకుడు ,ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో ,తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి ,మీనాక్షి నటరాజన్ ,గారి పాదయాత్ర జరుగుతున్నది. ఇట్టి పాదయాత్రలో అన్ని గ్రామాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు , సొసైటీ డైరెక్టర్లు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్యకర్తలు ,అందరూ సాయంత్రం నాలుగు గంటల వరకు సంగుపేట చౌరస్తా వద్దకు చేరుకున గలరని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి కోరినారు.

## విదేశాలలో విద్యా అభ్యసించుటకు గాను

### అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం

**: జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులకు 2025-2026 సంవత్సరమునకు విదేశాలలో విద్యా అభ్యసించుటకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా దరఖాస్తు 31.08.2025 వరకు పొడిగించడం జరిగిందని , ఉప సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) విద్యార్థిని/విద్యార్థులు ఆన్ లైన్ వెబ్ సైట్ http://tela nganaepass.cgg.gov.in ద్వార దరఖాస్తు చేసుకోవాలిని అఖిలేష్ రెడ్డి తెలిపారు.

## నేడే తూప్రాన్ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్

### ప్రిన్సిపాల్ అనురాధ



తూప్రాన్ మండలం దాతరపల్లి శివారులో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో గురువారం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు, ఇంటర్మీడియట్ లో ఎంపీసీ ,బైపిసి, ప్రథమ సంవత్సరంలో పరిమిత ఖాళీలను భర్తీ చేయాలని స్పాట్ అడ్మిషన్ గురువారం మధ్యాహ్నం ఒంటిగంట లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు, తూప్రాన్ మండల తల్లిదండ్రుల స్పాట్ అడ్మిషన్ విషయాన్ని తొందరగా తెలిసినట్లయితే చాలామంది విద్యార్థులు ఒకరోజు ముందు చెప్పడం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని తూప్రాన్ మండల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత : కలెక్టర్

◆ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడంలో రాజీ పడొద్దు ◆ పశు వైద్య సేవలు విస్తృత పరచాలి ◆ హవేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ◆ నూతన రేషన్ కార్డులు పంపిణీ. ◆ మధ్యాహ్న భోజనం పరిశీలన పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ముందుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక, ప్రజా ప్రతినిధులు తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు వారి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగిందని అప్పటినుండి ప్రతి మండలంలో రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుంది అన్నారుహవేలీఘన్పూర్ మండలంలో అర్హత



కలిగిన వారికి 650 రేషన్ కార్డులు అందించడం జరిగిందని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు 1917 మందికిచేయడం జరిగిందన్నారు. కుచాన్ పల్లి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,33 మందికి ఇవ్వడం జరిగిందని, కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు కొరకు 114 చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన



ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారురేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం కలెక్టర్ కుచాన్పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో వసతులు , పిల్లల సామర్థ్యాలు, నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్యశాలను ఆయన తనిఖీ చేశారు పశువైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కాలానుగుణంగా పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాక్సినేషన్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ గుర్తింపు తో పెన్షన్ ఇవ్వడం వల్ల అక్రమాలకు చెక్: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

✦ వృద్ధులకు వేలిముద్రలు రాని వారికి ఈ యాప్ ఎంతో ప్రయోజనం.
✦ పోతిరెడ్డిపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిఫి...ముఖగుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి వార్డు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వృద్ధులు వికలాంగులు, ఒంటరి మహిళ లకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతని ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ప్రభుత్వ చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు ప్రత్యేక ఆప్ ద్వారా



అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈముఖ గుర్తింపు యాప్ తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు వేలిముద్రలు రాని వారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో చేయూత పథకం వలన ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్ లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన ముఖ గుర్తింపు ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు.

గతంలో పెన్షన్ దారులు మృతి చెందితే సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి



విషయం తెలియజేయకుండా డబ్బులు స్వాహా చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆలాంటి సంఘటనలు ఈ ప్రత్యేక యాప్ ద్వారా ఇక మీదట సాగవు అన్నారు. ఆధార్ కార్డు డేటా అనుసంధానం తో ఈ విధానం ఈ నెల నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొత్త విధానంలోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు అప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం ద్వారా పింఛన్ లబ్ధిదారులకు నిత్య అవసరాలకు నిధులు సకాలంలో అందేలా అధికారులు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ సూర్య రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించిన గ్రామస్తులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు టీచర్లను డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపించవద్దని గ్రామస్తులు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ కు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 55 మంది విద్యార్థులు ఉండగా నలుగురు టీచర్ల తో విద్య బోధన అందిస్తున్నామని ఇద్దరు టీచర్లను పంపిస్తే తమ పిల్లల భవిష్యత్తు ఇబ్బందిగా మారుతుందని డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వడ్ల ప్రవీణ్ కుమార్, సౌడ స్వామి, కోమిడిరాజు,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల పనితీరు భేష్

## : మల్టీ జోన్- II ఇంచార్జ్ ఐ.జి తఫ్సీర్ ఇక్బాల్




సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లా పోలీసుల విధి నిర్వహణ అభినందనీయం అని మల్టీ జోన్-II ఇంచార్జ్ ఇనస్పెక్టర్ జనరల్ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్ అన్నారు. ఆయన బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి, పోలీసు అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరిగిన నేరాన్ని ఛేదించడం కంటే, నేరం జరగకుండా నివారించడమే పోలీసింగ్‌లో అసలైన విజయం అన్నారు. ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్న సంగారెడ్డి జిల్లాలో అక్రమ గంజాయి, గుట్కా మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.

**ఎస్-న్యాబ్ టీం పనితీరు ప్రశంసనీయం** జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన ఎస్-న్యాబ్ (S-NAB) ప్రత్యేక బృందం అభినందనీయం అని తెలిపారు. ఈ బృందం గతంలో ఎన్నో విజయవంతమైన దాడులు, స్వాధీనం, అరెస్టులు చేసి మంచి ఫలితాలు అందించిందన్నారు.

**సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేయాలి** అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల దందాలకు సంగారెడ్డి కీలక మార్గంగా మారకుండా, వాహన తనిఖీలు, సరిహద్దుల్లో గట్టి నిఘా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

**సీసీ కెమెరాల ప్రాధాన్యం** ప్రత్యేకంగా సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేర నివారణ, నేర ఛేదన మరింత మెరుగవుతుందని తెలిపారు. షాపులు, పెట్రోల్ బంకులు, ధాబాలు, కంపెనీల పరిధిలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాత నేరస్తులపై పాపిలోన్ డివైస్ ఉపయోగించాలి పాత నేరస్తుల మళ్లీ నేరాలకుతిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పాపిలోన్ డివైస్ వినియోగించి వారి గురించి పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. అలాగే, గుర్తించిన నేరస్తుల వివరాలను ఆన్‌లైన్ డేటాబేస్లో నమోదు చేయాలన్నారు.

**ఎలక్షన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు** రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లలో శాంతిభద్రతల పరిరక్షణకై, గత ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడిన వారిని ముందుగానే గుర్తించి బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. వృత్తిపరమైన క్షేత్రస్థాయిలో మార్పులు అవసరం నేటి సమాజానికి అనుగుణంగా పోలీసింగ్‌లో నవీన మార్పులు, టెక్నాలజీతో కూడిన శిక్షణ అవసరం అని తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానం, సైబర్ నేరాలపై అవగాహన, సిబ్బంది మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలన్నారు.

**కమ్యూనిటీ పోలీసింగ్‌తో నేర నివారణ** కమ్యూనిటీ పోలీసింగ్ విధానంలో ప్రజలతో కలిసి పనిచేస్తూ సంఘంలో వ్యాప్తి చెందుతున్న, స్థానిక సమస్యలపై అవగాహన కల్పించాలి, ఆస్తి నేరాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

**పోలీసుల పనితీరు బేష్: ఐ.జి వ్యాఖ్య** మీడియా సమావేశంలో తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, మాదక ద్రవ్యాలపై ప్రత్యేక దాడులు, రోడ్ పుల్ అప్ మెజర్‌లు మెరుగ్గా అమలవుతున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీలు ఎ.సంజీవ రావు, శ్రీనివాస్ రావు, డీఎస్పీలు, రీజినల్ ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై యువత చేరికలు

## - బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి - పార్టీలో చేరిన వివిధ కాలనీల యువకులు

జిన్నారం మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ కాలనీలకు చెందిన యువకులు బిజెపిలో చేరుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి అన్నారు. బుధవారం బొల్లారం మున్సిపాలిటీలో అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన దాదాపు 53 మంది యువకులకు కాషాయ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... యువత చేరిక పార్టీకి మరింత బలోపేతం అవుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా అత్యధిక సీట్లు సాధించేలా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. మోదీ నాయకత్వంలోనే భారత్ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలను గడపగడపకి వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గోదావరి



అంజిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు రవీందర్ రెడ్డి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మేఘనా రెడ్డి, నాయకులు అఖిల్, బొల్లారం బిజెపి మున్సిపల్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, అరుణ్, మోహిత్, రాజ్ పుత్, సురేష్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 12 వ బ్లాక్ లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులను రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ తనిఖీలు చెయ్యడం జరిగింది.జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి,అలాగే బస్తీ లో ఉన్న ప్రతి ఒక్కరి నూతన పైప్ లైన్ లోకి కలుపుకోవాలి అని,పాత డ్రైనేజీ పైప్ లైన్ మొత్తం మూసి వేస్తారు అని,త్వరగా ఇంటర్నల్ లైన్ కలుపుకుంటే





త్వరలోనే సీసీ రోడ్ కూడా వేయిస్తా అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.అలాగే బస్తీ లో కొంత మందికి మంచి నీటి పైప్ లైన్ కనెక్షన్ లేదు అని తెలుపడంతో వెంటనే సంబంధిత జలమండలి సిబ్బంది నాయక్ కు ఆదేశించి,సంబంధిత పత్రాలు తీసుకుని కనెక్షన్ ఇవ్వాలి అని సూచించారు.వారితో మహేందర్ రెడ్డి,పుట్నల్ సత్యనారాయణ,పుట్నల్ అశోక్,ఫుట్బాల్ సురేందర్,కుమార్,జన్మల యాదయ్య,అరుణ్,భాస్కర్ తదితరులు.

# తల్లి పురుగుల పాలిట బ్రహ్మాస్త్రం దీపపు ఎర

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో వరి ,మొక్కజొన్న ,ప్రత్తి పప్పు జాతి వంటి పంటలలో కాండంతోల్చు పురుగుల ఉధృతి వల్ల పంటల దిగుబడిలో 20 నుండి 30% దిగుబడి తగ్గే అవకాశం ఉంది వీటి నివారణ కోసం రైతులు ఎక్కువసార్లు పురుగు మందుల పిచికారి చేయించాల్సి ఉంటుంది మోతాదుకు మించి పురుగు మందులు వాడడం వల్ల పురుగులకు రోగనిరోధక శక్తి పెరిగి శక్తివంతమైన పురుగుమందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అదేవిధంగా రైతులకు పెట్టుబడి ఖర్చులు మరియు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో కాండం తోలుచు పురుగుల తర్వాత దశ అయిన తల్లి పురుగులను సమర్థవంతంగా అరికట్టడానికి మనకు మార్కెట్లో ఎలాంటి పురుగులు మందులు గాని సస్యరక్షణ చర్యలు లేవు వీటి నివారణకు కేవలం దీపపు కాంతి ఎరాలను సాయంత్రం వేళ్లలో పొలంలో అమర్చడం ద్వారా తల్లి పురుగులను ఆకర్షించి చంపివేయడం మాత్రమే ఏకైక మార్గం ఒక్కొక్క తల్లి పురుగు పంటదశలో సుమారుగా 300 నుండి 400 గుడ్లను పెట్టే అవకాశం ఉంది ఈ గుడ్ల నుండి మొదటి దశ కాండం తోలుచు పురుగులు వచ్చి ఆకులను తిని వేయడం వల్ల మొక్కల పెరుగుదల తీవ్ర దుష్ప్రభావం తోపాటుగా కొన్ని సందర్భాల్లో పంట మొత్తం పాడయ్యే అవకాశం ఉంది ఈ తల్లి పురుగులు పంటలపై ప్రత్యక్షంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరోక్షంగా ఎక్కువ సంఖ్యలో గుడ్లను పెట్టి వాటి ద్వారా పంటలకు ఆర్థికంగా నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపద్యంలో వాటిని అరికట్టడానికి ఏకైక మార్గం దీపపు కాంతి ఎర, మార్కెట్లో దొరికేటువంటి లైట్ ట్రాప్ ధర సుమారుగా మూడు నుంచి నాలుగు వేల రూపాయల్లో లభ్యమవుతుంది చిన్న సన్నకారు రైతుల సౌలభ్యం కోసం అతి తక్కువ ఖర్చుతో తయారు చేయబడినటువంటి దీపపు కాంతి ఎర వాడకంపై అవగాహన కల్పించడం



జరిగింది ఈరోజు రామయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో లక్ష్మి అనే మహిళ రైతు క్షేత్రాన్ని పర్యటించి వరి మరియు మునగ పంటలను పరిశీలించి కాండం తొలిచే పురుగుల తల్లి పురుగుల నియంత్రణ కోసం అతి తక్కువ ఖర్చుతో తయారుచేయబడి పొలంలో ఏర్పాటు చేసిన దీపపు ఏరను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ ఈ లైట్ ట్రాప్ వాడకం ద్వారా అధిక సంఖ్యలో తల్లిపురుగులను విద్యుత్ కాంతికి ఆకర్షించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అతి సులభంగా అతి సమర్థవంతంగా వివిధ పంటలలో సోకేటువంటి కాండం తోలుచు పురుగుల తల్లి పురుగులను ఆకర్షించి చంపివేయవచ్చు అని తద్వారా తరువాత దశలో వీటి నియంత్రణ అతి సమ-ర్థవంతంగా చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో వీటి తయారీకి కేవలం 300 నుండి 400 రూపాయల ఖర్చు మాత్రమే అవుతుందని ఇది పంట ప్రాథమిక దశ నుండి పంట కోత అయ్యేవరకు ఏర్పాటు చేసుకున్నట్లు అయితే చీడపీడలను అతి సమర్థవంతంగా అరికట్టే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయం ఇస్తానని అధికారి సందీప్ తో పాటుగా మహిళా రైతు పాల్గొన్నారు.

## జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అందోల్ మేజర్ న్యూస్: జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గుడ్ విల్ ఆఫ్ అంబాసిడర్ అవార్డు గ్రహీత, లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోరబండ మోతీర్ నగర్ లోని శ్రీ ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ ఆశ్రమంలో 50 మంది అనాథలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జోగిపేట లయన్స్ క్లబ్ కు ఫౌండేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ డాక్టర్ కే. అనంతరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, క్లబ్ అధ్యక్షులు బి. రవి శేఖర్ రెడ్డి, కార్యదర్శి జీ. సంతోష్, కోశాధికారి ఎం. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### : మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మైభు పటేల్



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంతో పాటు వివిధ గ్రామాలలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్ పటేల్ సూచించారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో చెరువును వాగులు, వంకల దగ్గర పిల్లలు కాని పెద్దలు గాని వెళ్లొద్దని అలాగే గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని రోడ్డు వెంబడి ఉన్న కల్వర్టు దగ్గర నీరు ప్రవహించేటప్పుడు బండ్లతో దాటే ప్రయత్నం చేయరాదని ఆయన ప్రజలకు సూచించారు

# పాదయాత్ర ను విజయవంతం చేద్దాం

### : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి పాదయాత్ర తేదీ 01-08-2025 శుక్రవారం నాడు సాయంత్రం ఐదు గంటలకి సంగుపేట నుండి జోగిపేట్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వరకు పాదయాత్ర చేయడం జరుగుతుంది కావున మన రాయికోడ్ మండలం లోనీ అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు బిసి సెల్ అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు మధ్యాహ్నం రెండు గంటలకు రాయికోడ్X నుండి బయలుదేరి నాలుగు గంటల వరకు సంగుపేట్ చౌరస్తావద్ద కు వచ్చి ఈ యొక్క పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

### : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

**యూసుఫ్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మంజూరైన ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య సూచించారు. బుధవారం నాడు మండల పరిధిలోని యూసుఫ్ పూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు లతో కలిసి టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా నిర్మించుకొని సకాలంలో బిల్లులు పొందాలని ఆయన సూచించారు.అతిథులందరికీ ఇసుఫ్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈయొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ ,మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బస్వరాజ్ పటేల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ మహంకాళి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, ఏపీవో రమేష్ గృహ నిర్మాణశాఖ అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు చరణ్, ఆర్ రాజు,భద్రపా రమేష్,రాజ్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, శివ రెడ్డి, కాజమియా, బక్కరెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సీపీఐ నాయకులు

చేర్యాల మెజర్ న్యూస్ : చేర్యాల : ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్ బుధవారం నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు చేరాల బాలయ్య (83) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. చేర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొడ్డు గౌరీ శంకర్ కుమారుడు భరత్ (20) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చేర్యాల పట్టణానికి చెందిన గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కూరెళ్ల యాదగిరి గౌడ్ కుమారుడు తిరుపతి గౌడ్ (53) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి ముస్త్యాల శంకరయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు గూడెపు సుదర్శన్, మనేపల్లి కిష్టయ్య, కర్రె నర్సిరెడ్డి, చేర్యాల స్వామిదాసు, హరీష్, రాములు, తదితరులు ఉన్నారు.

## జేఏసీ ఇచ్చే ప్రతి పిలుపును ప్రజల పిలుపుగా భావించాలి: జేఏసీ చైర్మన్ డా. ఆర్. పరమేశ్వర్

### ఆగస్టు 12న విద్యాసంస్థల బంద్ కు జేఏసీ పిలుపు

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల జేఏసీ ఇచ్చే ప్రతీ పిలుపును ప్రజల పిలుపుగా భావించి రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగే జేఏసీలో ప్రజలు భాగస్వాములు కావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక, ఆకాంక్షను నెరవేర్చడం కోసం సాగే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములై చేర్యాలకు పూర్వ వైభవాన్ని సాధించి రానున్న భవిష్యత్తు తరాలకు చేర్యాల ప్రాంతం యొక్క ఔన్నత్యం సామాజిక, రాజకీయ నేపథ్యం పరిపాలన యొక్క గొప్పతనాన్ని రేపటి తరాలకు కళ్లకు కట్టినట్లుగా చూపిస్తూ మనసారా ఆస్వాదించడానికి మాత్రమే ఆగస్టు12న విద్యాసంస్థల బంద్ కు పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. కావున నాలుగు మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ కు ఉపాధ్యాయులు, యజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిలుపును ప్రజల



పిలుపుగా భావించి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, పిల్లి చంద్రం, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, పోలోజు వెంకటాద్రి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాలమోహన్, వలబోజు నర్సింహ చారి, పెండ్యాల రాజు, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కవ్వం నారాయణ రెడ్డి, గడిపే రవి, కర్రె నర్సిరెడ్డి, పీ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తతో మునిగిపోయిన సంగారెడ్డి - డ్రైనేజీ ధ్వంసం

### వర్షాకాలం సందర్భంగా రోగాలు తాండవమాడే అవకాశం
### మున్సిపల్ యంత్రాంగం నిశ్శబ్దం!

సంగారెడ్డి మేజర్ న్యూస్: పేరుకే గ్రేడ్ వన్ మున్సిపాలిటీ వాస్తవంలో మాత్రం సంక్షేమం కాదు, సంక్షోభమే! సంగారెడ్డి పట్టణంలో ప్రతి వీధిలోనూ పేరుకుపోయిన చెత్త, చాకచక్యమే లేని డ్రైనేజీ వ్యవస్థ, తగిన చర్యలు తీసుకోని మున్సిపల్ అధికారులు ప్రజలను నరకయాతనకు గురిచేస్తున్నారు.

వర్షాకాలం నేపథ్యంలో చెత్త కుప్పలు జలమయం అవుతూ వాతావరణం తీవ్రమైన దుర్గంధాన్ని వెదజల్లుతోంది. మురుగునీటి ప్రవాహం నిలిచిపోవడంతో వెళ్ళేందుకు వీధిలేవు నిలబడి మాట్లాడేందుకు వాసన లేదు అనే స్థితి ఏర్పడింది.

**డ్రైనేజీ లేనిదే జన జీవితం!**

పట్టణంలోని ప్రధాన రహదారులు, ఉపవీధులు అన్నీ మురుగునీటితో నిండిపోయినవి. ఓ వాహనం వెళ్లినా చీపురు వంటి నీరు ఎగసిపడుతున్న దృశ్యాలు చూస్తూ ప్రజలు మౌనంగా తట్టుకుంటున్నారు. తలుచుకుంటే తలుపులు మూసేసే అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి అని స్థానికులు మండిపడుతున్నారు.

**ఆహ్వానిస్తున్న అనారోగ్యం**

చెత్తకుప్పల మధ్యే జీవితం సాగుతున్న సంగారెడ్డి ప్రజలకు ఇప్పుడు అసలు సమస్య విషజ్వరాలు, వైరల్ వ్యాధులు. దోమల ఉధృతి తీవ్రమైంది. చిన్నారులు, వృద్ధులు మురికి నీటితో నిత్యం శ్వాస తీసుకోవాల్సిన పరిస్థితి.



ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తమవ్వాల్సిన అవసరం ఉంది.

"పట్టణంలో తాగునీటి కంటే ముందుగా శుద్ధి చేయాల్సింది మురుగునీరు. కానీ మనకు పట్టించుకునే అధికారులే లేరు," అని ఓ వృద్ధురాలు వాపోతూ చెప్పిన వాక్యం, ఇక్కడి ప్రజల వ్యథవ్యానికి ప్రతిబింబం.

**కమిషనర్ ఎక్కడ..? పట్టణం ఏవిధంగా..?**

స్థానికులు, ప్రజాప్రతినిధులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా మున్సిపల్





కమిషనర్ మాత్రం స్పందించడంలేదు. పట్టణం పట్టించుకోని పాలక యంత్రాంగం, పట్టణ ప్రజలకు ఉక్కిరిబిక్కిరి అయ్యే జీవనశైలి. చెత్త పేరుకుపోయినా, నీరు నిలిచినా, ఎవరికీ చలనం లేదు.

**ప్రజల డిమాండ్ – ఇప్పుడు కాదు అంటే ఎప్పుడూ కాదు!**

"ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరవాలి. మున్సిపాలిటీ పేరు మార్చినా సరే, పట్టణం శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఈ సమస్యలు పెద్ద మొత్తంలో ఆరోగ్య నష్టానికి దారితీస్తాయి," అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలు శుద్ధిగా బతకాలి అంటే ముందుగా పట్టణం శుభ్రంగా ఉండాలి. కానీ ప్రస్తుతం సంగారెడ్డిలో రెండూ దరిదాపుల్లో లేవు.

**ఎక్కడికెళ్లింది ప్రజాసేవా బాధ్యత..?**

పట్టణ అభివృద్ధికి ఆర్థిక నిధులు కేటాయించినా వాటి వినియోగంలో పారదర్శకత లేకుండా, శానిటేషన్, మురుగు పారుదల వంటి మూలసదు–పాయాలు నిర్లక్ష్యానికి గురవడం పెద్ద పాఠంగా మారుతోంది. అధికారుల అలసత్వానికి ప్రజల ఆరోగ్యమే బలవుతోంది.

## ప్రజాసమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయి ఉద్యమాలు : సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు




చేర్యాల : 42 శాతం బీసీ బిల్లుకు బిజెపి మోకాలు అడ్డుతుందని బీసీ ప్రధానమంత్రి అని ప్రగల్భాలు పలికే బిజెపి ఎందుకు పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.బుధవారం రోజున సిద్దిపేట జిల్లా చేర్యాల, మద్దూర్,కొంరవెల్లి,ధూల్మిట్ట మండలాల రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ విద్వేషాలు రెచ్చగొట్టి మతాలు, కులాల మధ్య సృష్టిస్తూ ప్రజల ఐక్యతను విడదీసి దేశ ఐక్యతన దెబ్బ తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.బిసి బిల్లు విషయంలో బిజెపి బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా వ్యవహరిస్తుందని, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతాంగానికి యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విద్వేశపూరితమైన మాటలతో, సమస్యలు పరిష్కారం చేయకుండా, యూరియా కొరత తీర్చకుండా యూరియా సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరతను సృష్టించి లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటంతో నానా ఇబ్బందులు పడుతిన్నారన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వేలు యాత్రలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు ఈ శిక్షణా తరగతుల్లోసిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడురీ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి, అత్తిలి శారద, దాసరి ప్రశాంత్, జాలిగాపు శిరీష, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల పార్టీ కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల పార్టీ కార్యదర్శి పోతిరెడ్డి రాజు నాయకులు తేలు ఇస్తారీ, బక్కిలి బాలకిషన్,పోలోజు శ్రీహరి, ఇపకాయల శోభ, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఇందిరమ్మ ఇళ్లకు

## భూమి పూజ కార్యక్రమం...



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బుధవారం నాడు సదాశివపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఉమా, హౌసింగ్ డిఈ మాధవరెడ్డి హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రేష్మ, పిల్లోడి విశ్వనాథం, తుకారం, కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ వందరోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం వివిధ అభివృద్ధి తూప్రాన్ పరిధిలోని 12వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించడం కల్పించారు,వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడం సూచించారు, ప్లాస్టిక్ వాడకాన్నినిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్ధాల గురించి ప్రజలకు వివరించారు ,12వ వార్డులో మురికి కాలువలలో చెత్త చెదారం, ప్లాస్టిక్ చేరువులోకి పోకుండా జాలి వేయడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు మరియు గ్రాస్ కట్ చేయడం జరిగింది. మరియు ముఖ్య కూడలిలో బ్లీచింగ్ వేయడం జరిగింది. పోతరాజ్ పల్లి కొత్త ట్యాంక్ వద్ద వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగింది, వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయడం జరిగింది. పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం ట్రేడ్ లైసెన్స్ వెరిఫికేషన్, 12వ వార్డులో ఏపుగా పెరిగిన గ్రాస్ కట్ చేయడం,పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. మొదలగు కార్యక్రమాలు గౌరవ మున్సిపల్ కమీషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించడం ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్



భాస్కర్, మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం మద్దికుంట చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు బుధవారం రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# పట్లోళ్ల నారాయణరెడ్డి గుడిబియ్యాల కార్యక్రమం

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పట్లోళ్ల నారాయణరెడ్డి గుడిబియ్యాల కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొని నారాయణరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన కుమారులు మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామంతో పాటు మండలంలో సేవా కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.



# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

## : విజేతలకు మెడల్స్ అందజేసిన పట్టణ సీఐ రమేష్





సంగారెడ్డి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ 11వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ & సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లను హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో అండర్-14, 16, 18, 20 బాల బాలికలు సీనియర్ పురుషులు, మహిళలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాల వారీగా అథ్లెటిక్స్ ఎంపికలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సెలెక్షన్ ట్రయల్స్ లను అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మహమ్మద్ జావిద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సోహెల్ అలీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్,మెమెంటోస్ లను అందజేశారు. సంగారెడ్డి జిల్లా నుండి వాటర్ పోలో లో జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ కు అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించి మెమెంటో అందజేసిన పట్టణ సీఐ రమేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ పోటీలలో విజేతలుగా నిలిచిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని తెలియజేశారు. గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ కాసిం బేగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విని, ఆసిఫ్,స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కృష్ణ, పీడీలు, పి ఈ టీలు, డి ఎస్ ఏ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట పోస్ట్ ఆఫీస్ ను పునర్నిర్మించండి

## : కేంద్ర పోస్టల్, టెలికమ్యూనికేషన్ల శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ని కోరిన గంగా జోగినాథ్ గుప్త



ఫోటో రైటప్ : కేంద్ర పోస్టల్, టెలికమ్యూనికేషన్ల శాఖ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కు వినతి పత్రం సమర్పిస్తున్న గంగా జోగినాథ్ గుప్త దంపతులు

అందోల్ మేజర్ న్యూస్: 9దశబ్దాల క్రితం నిర్మించి నేడు శిథిలావస్థకు చేరిన జోగిపేట లోని తపాలా కార్యాలయం (పోస్ట్ ఆఫీస్)కు నూతన భవనం నిర్మించమని.. జోగిపేట వ్యవసయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జోగిపేట రైల్వే సాధన సమితి కన్వీనర్ గంగా జోగినాథ్ గుప్త... కేంద్ర పోస్టల్ టెలీకమ్యూనికేషన్ల శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ను కోరారు.. బుధవారం నాడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సిఫారసుతో, ఆంధ్రప్రదేశ్ టీడీపీ సీనియర్ నాయకుడు వెలగపూడి గోపాల కృష్ణ ప్రసాద్ ద్వారా.. మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ను ఢిల్లీ లోని ఆయన కార్యాలయం లో జోగినాథ్ దంపతులు కలిసి వినతి పత్రం సమర్పించారు. 90 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కార్యాలయం ద్వారా ప్రతి నిత్యం వందలాది మంది వయో వృద్ధులు కేంద్ర, రాష్ట్ర పింఛన్లు తీసుకుంటున్నారని, వేలాది మంది ప్రజలు మనీ ట్రాన్స్ఫర్, పోస్టల్ బీమా, డబ్బు మదుపు, తదితర సేవలు పొందుతున్నారని జోగినాథ్.. మంత్రికి వివరించారు.. ఇంతటి ఘన చరిత్ర ఉన్న పోస్టల్ భవనం నేడు శిథిలావస్థకు చేరిందని తెలిపారు. పెచ్చులూడి పడుతోందని, దీనివల్ల సిబ్బంది, ప్రజలకు ప్రాణాపాయం పొంచి ఉందని చెబుతూ.. నూతన భవనాన్ని నిర్మించమని కేంద్ర మంత్రి పెమ్మసానిని.. గంగా జోగినాథ్ కోరారు.. తాను చెప్పిన విషయాలను ఓపికగా విన్న మంత్రి డాక్టర్ పెమ్మసాని... నూతన భవన నిర్మాణానికి సానుకూలంగా స్పందించారని జోగినాథ్ గుప్త తెలిపారు.. ఈమేరకు నూతన భవన్ నిర్మాణానికి.. కావాల్సిన నిధులు మంజూరు చేయమంటూ అధికారులను ఆదేశించారని జోగినాథ్ వివరించారు.

# ఘనంగా లయన్ శ్రీరాం నాగరాజు గుప్త జన్మదిన వేడుకలు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన లయన్ సభ్యులు లయన్ శ్రీరాం నాగరాజు గుప్త జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి లాంఛనంగా శాలువా కప్పి ఘనంగా నిర్వహించారు. శ్రీరాం నాగరాజు గుప్త జన్మదిన సందర్భంగా ప్రముఖులు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తూప్రాన్ లోని మల్లేష్ గౌడ్ ఆశ జ్యోతి డయగ్నాస్టిక్ ఆధ్వర్యంలో లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ పి.మల్లేష్ గౌడ్, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ సి.అర్.ప్రవీణ్ కుమార్ గౌడ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ వంగ భాస్కర్ రెడ్డి క్యాటరింగ్, లయన్ పుట్ట వెంకటేష్ డెకరేషన్, లయన్ మచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

